LLOYDS ENGINEERING WORKS LIMITED

Regd. Office: PLOT NO. A 5/5, MIDC INDUSTRIAL AREA, MURBAD, DIST. THANE: 421401.
Corporate Office: A2, 2nd Floor, Madhu Estate, Pandurang Budhkar Marg, Lower Parel, Mumbai - 400013 | Tel. Nos.: 022-6291 8111
L28900MH1994PLC081235. Website : www.lloydsengg.in Email: infoengg@lloyds.in

EXTRACT OF STATEMENT OF STANDALONE AND CONSOLIDATED AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER, 2025

(₹ In lakhs)

Sr. No.	Particulars	Standalone					Consolidated		
		Quarter Ended		Half Year Ended		Year ended	Quarter Ended	Half Year Ended	Year ended
		30-Sep-25 (Audited)	30-Sep-24 (Unaudited)	30-Sep-25 (Audited)	30-Sep-24 (Unaudited)	31-Mar-25 (Audited)	30-Sep-25 (Audited)	30-Sep-25 (Audited)	31-Mar-25 (Audited)
1	Total Income from Operations	251.47	217.90	434.54	355.17	777.96	324.85	550.66	869.90
2	Net Profit / (Loss) for the period (Before Tax, Exceptional and/or Extraordinary items)	38.04	33.81	67.56	57.47	130.02	47.16	76.89	141.14
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	38.04	33.81	67.56	57.47	130.02	43.58	60.38	108.00
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	33.19	27.95	50.80	49.17	99.72	54.35	84.38	105.04
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	33.64	27.86	51.10	49.02	99.18	54.92	84.37	103.99
6	Equity Share Capital (Face Value Re 1/- per share)	131.98	114.46	131.98	114.46	116.55	131.98	131.98	116.55
7	Other Equity as shown in the Audited Balance Sheet					528.48			531.44
8	Basic Earnings Per Share (not annualised) (in Rs.)	0.25	0.24	0.40	0.43	0.86	0.41	0.67	0.89
9	Diluted Earnings Per Share (not annualised) (in Rs.)	0.24	0.24	0.38	0.43	0.86	0.39	0.63	0.89

Note:

1. The above Consolidated Financial Results of the Group have been prepared in accordance with the recognition and measurement principles laid down in Ind AS 34 Interim Financial Reporting prescribed under Section 133 of the Companies Act, 2013 read with the relevant rules issued thereunder and the other accounting principles generally accepted in India.
2. The Consolidated Financial Results of the Group for the quarter and healf year ended September 30, 2024 is not being submistted as Techno Industries Private Limited became subsidiary from October 15, 2024 and Metalfab Hightech Private Liimited became the subsidiary on May 20, 2025.
3. The above is an extract of the detailed format of Audited Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 as amended by SEBI from time to time. The full format of the Audited Financial Results are available on the website of the Stock Exchange's at www.bseindia.com, www.nseindia.com and also on the Company's website at www.lloydsengg.in.
4. The above Financial Results were reviewed and recommended by the Audit Committee and have been approved and taken on record by the Board of Directors at their meeting held on November 07, 2025
5. Previous period figures have been re-grouped / re-classified where ever necessary.
6. The said Financial Results, along with the limited review report thereon, submitted by the auditors have been filed with the stock exchanges and are available on the websites of the stock exchanges (i.e. www.bseindia.com and www.nseindia.com) and also on the website of the Company (www.lloydsengg.in). The same can also be accessed by scanning the Quick Response (QR) Code from compatible devices.

Date: November 07, 2025
Place: Mumbai

For Lloyds Engineering Works Limited
Sd/-
Mukesh R. Gupta
Chairman and Whole Time Director
DIN: 00028347

BANNARI AMMAN SUGARS LIMITED

Registered office : 1212, Trichy Road, Coimbatore - 641 018
Phone : 91 - 422 - 2204100 Fax : 91 - 422 - 2309999
E-mail : shares@bannari.com Website : www.bannari.com
CIN: L15421TZ1983PLC001358

Extract of Unaudited Financial Results for the quarter and half year ended 30.09.2025

(₹. in Lakhs)

Sl. No.	Particulars	Quarter ended			Half year ended		Year ended
		30.09.2025	30.06.2025	30.09.2024	30.09.2025	30.09.2024	31.03.2025
		(Unaudited)					(Audited)
1.	Total income	57837.29	42250.94	47536.44	100088.23	88039.15	181924.42
2.	Net Profit / (Loss) for the period (before tax and Exceptional items)	6572.73	2429.67	5301.92	9002.40	6283.74	16225.57
3.	Net Profit / (Loss) for the period before tax	6572.73	2429.67	5301.92	9002.40	6283.74	16225.57
4.	Net Profit / (Loss) for the period after tax	4270.30	1524.83	3426.69	5795.13	4069.59	10466.81
5.	Total Comprehensive Income for the period	4244.85	1600.15	3554.35	5845.00	4238.10	10615.92
6.	Equity share capital	1253.97	1253.97	1253.97	1253.97	1253.97	1253.97
7.	Other Equity	–	–	–	–	–	176634.66
8.	Earning per Share (of Rs.10/- each) (not annualised)						
	a. Basic (₹)	34.05	12.16	27.33	46.21	32.45	83.47
	b. Diluted (₹)	34.05	12.16	27.33	46.21	32.45	83.47

Note:
The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulations 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the BSE website www.bseindia.com and NSE website www.nseindia.com and also on the Company's website www.bannari.com

Place : Coimbatore
Date : 07.11.2025

For BANNARI AMMAN SUGARS LIMITED
(S V BALASUBRAMANIAM)
CHAIRMAN

नालको NALCO

National Aluminium Company Limited
(A Government of India Enterprise)

NALCO Bhawan, Plot No. P/1, Nayapalli, Bhubaneswar-751013, Odisha
(CIN : L27203OR1981GOI000920)
A NAVRATNA COMPANY

NOTICE

The Board of Directors in their meeting held on 7th November, 2025 has declared interim dividend @ Rs.4/- per share for the financial year 2025-26.

In this connection, Notice is hereby given that **Friday, the 14th November, 2025** has been fixed as **'Record Date'** for payment of interim dividend for the financial year 2025-26.

Interim Dividend will be paid to those shareholders whose names appear:

a. as beneficial owners as at the end of the business hours on 14.11.2025 as per the beneficial owners position to be downloaded by NSDL and CDSL in respect of the shares held in the electronic form and
b. as members in the Register of Members of the Company, after giving effect to transmission/ transposition if any, in physical form lodged with the Company on or before 14.11.2025.

Dividend income is taxable in the hands of the shareholders w.e.f. 01.04.2020 and accordingly, the Company will deduct tax at source (TDS) as per provisions under the Income Tax Act, 1961.

Information about the record date is also available on the website of the Company i.e. **www.nalcoindia.com** and on the websites of the Stock Exchanges i.e. **www.bseindia.com** and **www.nseindia.com.**

For **National Aluminium Company Limited**
Sd/-
(B. K. Sahu)
CGM & Company Secretary

Place : Bhubaneswar
Date : 08.11.2025

CAPRI LOANS

CAPRI GLOBAL CAPITAL LIMITED

CIN L65921MH1994PLC173469
Regd. office: 502, Tower A, Peninsula Business Park, Senapati Bapat Marg, Lower Parel, Mumbai 400013
Tel: 91 22 4354 8200; Fax: 91 22 40888160
Email: secretarial@capriglobal.in, Website: www.capriloans.in

Special Window for Re-lodgement of Transfer Requests of Physical Shares

Pursuant to SEBI Circular SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 dated July 2, 2025 all shareholders are hereby informed that a special window has been opened for a period of six months, from July 7, 2025 to January 6, 2026 to facilitate re-lodgment of transfer deed which were originally lodged prior to the dead line of April 1, 2019 but were rejected, returned or not attended to due to deficiencies in documents/process or otherwise.

Any re-lodgment of physical transfer deeds as above, may be sent to Company's Registrar & Transfer Agent - MUFG Intime India Private Limited (Formerly known as Link Intime India Private Limited)at their address : C - 101, Embassy 247, L. B. S.Marg, Vikhroli (West), MUMBAI - 400083 or by e-mail at: rnt.helpdesk@in.mpms.mufg.com on or before January 6, 2026.

The Securities in physical mode that are lodged for transfer shall be issued only in dmat mode, once all the documents are found in order and due process is followed for such transfer requests.

For Capri Global Capital Limited
Sd/-
Yashesh Bhatt
Company Secretary
Membership No.: A-20491

Date: November 7, 2025
Place: Mumbai

ADITYA VISION

ADITYA VISION LIMITED

CIN - L32109BR1999PLC008783
Reg. office- Aditya House, M-20, Road No. 26, S K Nagar, Patna-800001, Bihar
Email: cs@adityavision.in; website: www.adityavision.in

EXTRACT OF STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2025

The Board of Directors of the Company, at meeting held on Friday, November 07, 2025 approved the Standalone Unaudited Financial Results of the Company, for the quarter and half year ended September 30, 2025.

The Result along with Limited Review Report have been posted on the Company's website at **https://adityavision.in/investors/disclosures-under-regulation-46-lodr.html.** and can be accessed by scanning the QR Code.

By order of the Board
For **ADITYA VISION LIMITED**
Sd/-
Yashovardhan Sinha
Managing Director
DIN- 01636599

Place : Patna
Date : November 07, 2025

Note:- The above intimation is in accordance with Regulation 33 read with 47(1) of the SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015.

MAKERS

Makers Laboratories Limited

Regd. Office : 54D, Kandivli Industrial Estate, Kandivli (W), Mumbai 400 067
CIN : L24230MH1984PLC033389
Tel: +91 22 28688544 E-mail : investors@makerslabs.com , Website : www.makerslabs.com

EXTRACT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2025

(Rs in Lakhs)

Sr. No.	Particulars	Quarter ended			Six Months ended		Year ended
		30.09.2025 (Unaudited)	30.06.2025 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2025 (Unaudited)	30.09.2024 (Unaudited)	31.03.2025 (Audited)
1	Total Income from operations	3,417.45	3,500.10	2,956.80	6,917.55	5,915.97	12,075.12
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	129.40	197.63	1,097.35	327.03	1,139.31	1,420.16
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	129.40	197.63	1,109.23	327.03	1,061.97	1,341.06
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	74.70	128.61	975.86	203.31	905.47	1,090.75
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	68.71	126.55	976.18	195.26	906.96	1,085.41
6	Equity Share Capital	590.04	590.04	590.04	590.04	590.04	590.04
7	Reserves (excluding revaluation reserve) as shown in the Audited Balance Sheet of the previous year)						6,460.55
8	Earnings per share of Rs 10/- each (not annualised) Basic & Diluted	(0.20)	0.74	14.94	0.54	13.27	12.70

Notes:

1. The above is an extract of the detailed format of the Financial Results for the quarter and half year ended September 30, 2025 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of Financial Results for the quarter and half year ended September 30, 2025 are available on stock exchange website (www.bseindia.com) and on the website of the Company (www.makerslabs.com).
2. Additional information on Unaudited Standalone Financial Results is as follows:

(Rs in Lakhs)

Sr. No.	Particulars	Quarter ended			Six Months ended		Year ended
		30.09.2025 (Unaudited)	30.06.2025 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2025 (Unaudited)	30.09.2024 (Unaudited)	31.03.2025 (Audited)
1	Total Income from operations	1264.10	1372.68	1150.35	2636.78	2379.30	4294.46
2	Profit before Tax	(40.91)	(29.95)	898.37	(70.86)	774.83	492.86
3	Profit after Tax	(31.19)	(27.20)	803.27	(58.39)	681.38	464.11

By Order of the Board
For Makers Laboratories Limited
Nilesh Jain
Wholetime Director
(DIN 05263110)

Place : Mumbai
Date : November 07, 2025

ANDHRA PAPER LIMITED

Serving you with pride ..

(Corporate Identity Number: L21010AP1964PLC001008)
An ISO 9001:2015, ISO 14001:2015, ISO 45001:2018 Certified Company
Registered Office: Rajahmundry - 533 105, East Godavari District, Andhra Pradesh, India, **Phone:** 0883 - 247 1831
Corp. Office: 31, Chowringhee Road, Park Street, Kolkata - 700 016, India. **Tel:** +91-33-7150 0500
Website: www.andhrapaper.com | **E-mail:** bijaykumar.sanku@andhrapaper.com

Extract of Statement of Standalone Unaudited Financial Results for the Quarter and Six months ended September 30, 2025

(₹ in lakhs)

Sr. No	Particulars	Quarter ended			Six months ended		Year ended March 31, 2025
		September 30, 2025 (Unaudited)	June 30, 2025 (Unaudited)	September 30, 2024 (Unaudited)	September 30, 2025 (Unaudited)	September 30, 2024 (Unaudited)	(Audited)
1	Total income	37,226.04	42,064.68	46,261.02	79,290.72	80,391.66	1,62,997.11
2	Net Profit for the period before tax	(2,774.78)	2,916.91	5,780.50	142.13	9,383.16	11,707.48
3	Net Profit for the period before tax (after exceptional items)	(2,774.78)	2,916.91	5,780.50	142.13	9,383.16	11,707.48
4	Net Profit for the period after tax	(2,026.23)	2,130.54	4,172.40	104.31	6,940.79	8,891.07
5	Total Comprehensive Income for the period [Comprising Profit for the period (after tax) and other Comprehensive Income (after tax)]	(2,279.08)	2,787.32	5,149.66	508.24	8,875.63	8,740.28
6	Paid up Equity Share Capital	3,977.00	3,977.00	3,977.00	3,977.00	3,977.00	3,977.00
7	Reserves (excluding Revaluation Reserve)	-	-	-	-	-	1,90,106.36
8	Earnings Per Share (of Rs.2/- each) (Not annualized) for continuing operations [Basic and Diluted] (Rs.)	(1.02)	1.07	2.10	0.05	3.49	4.47

Notes:

1. The above financial results were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors of the Company in their meetings held on November 06, 2025. The statutory auditors have carried out a limited review of these financial results and have issued an unmodified report on these results.
2. The Company is engaged in the business of manufacture and sale of pulp, paper and paperboards, which in the context of Indian Accounting Standard (Ind AS) - 108 - Operating Segments, is considered as the single operating segment of the Company.
3. During the current quarter, operations of the manufacturing facility at Rajahmundry ("plant") was interrupted due to illegal workers strike from July 06, 2025 for demanding revision in Wage settlement with the management. Consequently, the Company had announced lockout at the plant on July 11, 2025 to safeguard the assets and personnel. Following this prompt resolution, both management and trade union had called off the strike on July 12, 2025 and normal operations was resumed.
4. During the current quarter, the Company's production and earnings were also impacted due to planned Annual outage for 14 days at the Rajahmundry manufacturing facility, which occurred from July 13, 2025 to July 26, 2025.
5. The above is an extract of the detailed format of Statement of Standalone Unaudited Financial Results for the quarter and six months ended September 30, 2025 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Statement of Standalone Unaudited Financial Results for the quarter and six months ended September 30, 2025 are available on the Company's website (www.andhrapaper.com) and on the websites of BSE Limited (www.bseindia.com) and National Stock Exchange of India Limited (www.nseindia.com) and can also be accessed by scanning the below QR Code.

By order of the Board
For **ANDHRA PAPER LIMITED**
Sd/-
Mukesh Jain
Executive Director
(Whole-time Director)

Place: Rajahmundry
Date: 06.11.2025

a.k.® A. K. CAPITAL SERVICES LIMITED

BUILDING BONDS

Registered Office: 603, 6th Floor, Windsor, Off CST Road, Kalina, Santacruz (East), Mumbai - 400 098
Tel: 91(022) 6754 6500 | **Fax:** 91(022) 6610 0594 | **Email:** cs@akgroup.co.in | **Website:** www.akgroup.co.in | **CIN:** L74899MH1993PLC274881

EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2025

(Rs. In Lakhs except per share data)

Sr. No.	Particulars	Standalone Quarter ended			Standalone Half Year ended		Standalone Year ended	Consolidated Quarter ended			Consolidated Half Year ended		Consolidated Year ended
		30-09-2025 Unaudited	30-06-2025 Unaudited	30-09-2024 Unaudited	30-09-2025 Unaudited	30-09-2024 Unaudited	31-03-2025 Audited	30-09-2025 Unaudited	30-06-2025 Unaudited	30-09-2024 Unaudited	30-09-2025 Unaudited	30-09-2024 Unaudited	31-03-2025 Audited
1	Total revenue from operations (net)	6,550.52	3,472.28	3,027.93	10,022.80	5,854.77	12,350.56	15,408.96	13,444.74	12,012.48	28,853.70	23,508.82	48,073.45
2	Net Profit / (Loss) for the period (before tax, Exceptional and/or Extraordinary items)	2,509.69	1,032.24	927.43	3,541.93	1,903.14	3,826.74	4,105.97	3,189.22	2,619.88	7,295.19	5,668.71	10,977.77
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	2,509.69	1,032.24	927.43	3,541.93	1,903.14	3,826.74	4,105.97	3,189.22	2,619.88	7,295.19	5,668.71	10,977.77
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	1,993.87	783.32	823.94	2,777.19	1,560.46	3,285.21	3,091.08	2,390.56	2,008.15	5,481.64	4,299.97	8,712.88
5	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)	1,978.94	799.73	824.12	2,778.67	1,557.51	3,286.19	3,057.44	2,407.84	1,982.24	5,465.28	4,271.84	8,670.88
6	Paid up Equity Share Capital	660.00	660.00	660.00	660.00	660.00	660.00	660.00	660.00	660.00	660.00	660.00	660.00
7	Reserves (excluding Revaluation Reserve)	-	-	-	-	-	49,317.98	-	-	-	-	-	96,385.67
8	Securities Premium Account	3,440.00	3,440.00	3,440.00	3,440.00	3,440.00	3,440.00	4,254.52	4,254.52	4,253.35	4,254.52	4,253.35	4,254.52
9	Net Worth	51,832.65	50,777.71	49,833.30	51,832.65	49,833.30	49,977.98	1,05,615.54	1,03,532.15	98,366.16	1,05,615.54	98,366.16	1,01,121.71
10	Paid up Debt Capital/ Outstanding Debt	71,517.97	67,888.40	56,023.10	71,517.97	56,023.10	75,315.58	3,26,350.67	3,09,576.68	2,86,842.56	3,26,350.67	2,86,842.56	3,14,706.38
11	Outstanding Redeemable Preference Shares	NIL						NIL					
12	Debt Equity Ratio	1.38	1.34	1.12	1.38	1.12	1.51	3.09	2.99	2.92	3.09	2.92	3.11
13	Earnings Per Share (before extraordinary items) (for continuing & discontinued operations) (of Rs.10/- each)												
	Basic (in Rs.) (not annualised)	30.21	11.87	12.48	42.08	23.64	49.78	45.65	35.00	30.07	80.65	64.47	128.38
	Diluted (in Rs.) (not annualised)	30.21	11.87	12.48	42.08	23.64	49.78	45.65	35.00	30.07	80.65	64.47	128.38
14	Earnings Per Share (after extraordinary items) (for continuing & discontinued operations) (of Rs.10/- each)												
	Basic (in Rs.) (not annualised)	30.21	11.87	12.48	42.08	23.64	49.78	45.65	35.00	30.07	80.65	64.47	128.38
	Diluted (in Rs.) (not annualised)	30.21	11.87	12.48	42.08	23.64	49.78	45.65	35.00	30.07	80.65	64.47	128.38
15	Capital Redemption Reserve	Not Applicable											
16	Debenture Redemption Reserve	Not Applicable											
17	Debt Service Coverage Ratio	0.44	0.21	0.62	0.34	0.26	Not Applicable	0.52	0.24	0.43	0.41	0.22	Not Applicable
18	Interest Service Coverage Ratio	3.03	1.74	1.93	2.35	1.95	Not Applicable	1.70	1.52	1.49	1.61	1.53	Not Applicable

Note: The above is an extract of the detailed format of quarterly financial results for the quarter and half year ended September 30, 2025 filed with the Stock Exchanges under Regulation 33 read with Regulation 52(4) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

The full format of the financial results are available on the BSE website at www.bseindia.com and on the website of the Company at www.akgroup.co.in and can also be accessed by scanning the following Quick Response (QR) Code:

For A. K. Capital Services Limited
Sd/-
A. K. Mittal
Managing Director
DIN:00698377

Date: November 7, 2025
Place: Mumbai

డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠద్వార దర్శనం

• ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ టోకెన్ల జారీ విధి విధానాలు త్వరలో తెలియజేస్తాం
• డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో అనిల్ కుమార్

తిరుమల, ఆంధ్రప్రభ (ప్రతినిధి): తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 8 వ తేది వరకు శ్రీవారి భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామని, ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ టోకెన్ల జారీ విధివిధానాలను త్వరలో తెలియజేస్తామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో 17 మంది భక్తుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఇందులో మహారాష్ట్రకు చెందిన రమేష్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టికెట్లు ఎప్పుడు విడుదల చేస్తారని అడుగగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుని పారదర్శకంగా టోకెన్లు కేటాయించేందుకు చర్యలు చేపట్టామని, త్వరలో వివరాలు తెలియజేస్తామని ఈవో తెలిపారు. బెంగుళూరుకు చెందిన గోకుల్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవడం సాధ్యపడడం లేదని ఈవోకు తెలుపగా అందుకు ఈవో మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు దర్శనం టికెట్లు బుక్ చేసుకునేందుకు ప్రయత్నిస్తుంటారు, తిరుపతిలో రోజుకు 20 వేల సర్వదర్శనం టోకెన్లు అందుబాటులో ఉంటాయి, ఆన్‌లైన్‌లో కోటా పెంచడం వీలు పడదని చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మూడు నెలలు అడ్వాన్సుగా టికెట్లు బుక్ చేసుకునే విధానం ఇబ్బందిగా ఉంది, ప్రతిరోజూ టికెట్లు బుక్ చేసుకునే విధానం ఉంటే బాగుంటుందని ఈవోకు చెప్పగా అందుకు ఈవో మాట్లాడుతూ భక్తులందరికి ఇబ్బంది లేకుండా అడ్వాన్స్ బుకింగ్ తీసుకురావడం జరిగిందన్నారు.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌లో 19 ఫిర్యాదులు

అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి: రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతులు కూడా తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ (జీఆర్ఎం) నోడల్ అధికారి పీ జయశ్రీకి అందజేశారు. అర్జీలను సత్వరమే పరిష్కరిస్తామని నోడల్ అధికారి హామీ ఇచ్చారు. సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై పలు ఫిర్యాదులను పరిష్కరించారు. మిగిలినవి వెంటనే పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని నోడల్ అధికారి సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని కోరారు. గ్రీవెన్స్ డేలో 19 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

దళిత సీజేల పట్ల వివక్ష దారుణం

• 17న ఛలో ఢిల్లీకి మంద కృష్ణమాదిగ పిలుపు



కావలి(నెల్లూరు), ఆంధ్రప్రభ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా పనిచేసిన దళిత వర్గానికి చెందిన ఇద్దరు న్యాయమూర్తులపట్ల వ్యవస్థాగత వివక్ష కొనసాగుతోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని, ఆయనకు ప్రొటోకాల్ పాటించక పోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ వివక్ష దళిత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. కావలి పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు చరిత్రలో ఇప్పటివరకు 52 మంది ప్రధాన న్యాయ మూర్తులు అయ్యారని, అందులో దళితులు అయినవారు ఇద్దరేనని ఆయన తెలిపారు. తొలి దళిత సీజేఐగా కేరళ వాస్తవ్యులు జస్టిస్ కేజీ బాలకృష్ణన్ పనిచేశారని, ఇప్పుడు జస్టిస్ గవాయి రెండో వ్యక్తి అని వివరించారు. దళితులు అత్యున్నత స్థాయికి ఎదగడాన్ని జీర్ణించుకోలేని శక్తులు ఉన్నాయని, అందుకే గతంలో బాలకృష్ణన్‌కి సైతం అధికారులు ప్రొటోకాల్ సరిగా అమలు చేయలేక పోయారని గుర్తుచేశారు. ఇప్పుడు జస్టిస్ గవాయి విషయంలోనూ అదే జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే కులమతాలకతీతంగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ కి పిలుపునిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

వేగంగా వెలిగొండ పనులు

• వచ్చే ఏడాది కల్లా పూర్తి • ప్రాజెక్టుపై జగన్ అవాకులు చవాకులు • రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ. 456 కోట్లతో టెండర్లు • నిపుణులతో కలిసి పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు పనులను వచ్చే సంవత్సరానికి పూర్తి చేసి ఆయకట్టు రైతాంగానికి పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెలిగొండ పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులను పరుగులు తీయిస్తున్నారు అన్నారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్ ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో శుక్రవారం ఆయన పరిశీలించారు.

అనంతరం వెలిగొండ క్యాంప్ ఆఫీస్ లో ప్రాజెక్ట్ పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొంథా తుఫాన్ వర్షాలకు ఫీడర్ కెనాల్ 850 మీటర్ వద్ద వంద అడుగుల పొడవున 30 అడుగుల లోతులో పడిన గండిని చూశారు. జంట సొరంగాలలోకి 9 కి.మీ చొచ్చుకు వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కూడా వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణంలో డిజైన్స్ అప్రూవల్ చేయమని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల కిందట తను భూమి పూజ చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన చెందినట్టు రామానాయుడు చెప్పారు. అందరం రేయింబవళ్లు శ్రమించి వెలిగొండ పూర్తికి కంకణం కట్టుకున్నామన్నారు.

వాస్తవాలు ఇలా ఉండగా వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన జగన్ తన మీడియాలో వెలిగొండపై అవాకులు చవాకులు పేలడం ఆశ్చర్యం గొలుపుతోందన్నారు. ఏడాదిన్నరగా ప్రాజెక్టు పనులు కుంటుపడ్డాయని కు విమర్శలు చేయడం విడ్డూరం కాక మరేమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా, ఫ్లోరైడ్ బాధిత జిల్లా అయిన ప్రకాశం జిల్లా వాసులను మోసం చేశారని అన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన అతనికి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాకపోవచ్చు అన్నారు. నిర్వాసితులకు రూ.900 కోట్లకు పైగా పరిహారం అందించాల్సి ఉండగా జగన్ తన ఐదేళ్ల హయాంలో ఒక్కరూపాయి అందించలేదని దుయ్యబట్టారు.

నాడు 2014-19 లో టిడిపి ప్రభుత్వం లో చంద్రబాబు రూ.1373 కోట్లు నిధులు కేటాయించి రూ.1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చుచేశారని చెప్పారు. ప్రాజెక్టు పూర్తికాకుండానే పూర్తయిపోయిందని జాతికి అంకితం చేసిన జగన్ జమానా తరువాత కూడా... టన్నెల్-2లో ఇంకా 4.2 కి.మీ లైనింగ్ పనులు, బెంచింగ్ పనులు చేయడంతో పాటు, టిబిఎం మెషిన్ తొలగించాల్సి ఉందన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ , 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం ఇటీవలే రూ.456 కోట్లు తో టెండర్లు పిలిచామని రామానాయుడు వివరించారు. ఈనెల లోనే ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నట్టు చెప్పారు.

టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగించడానికి సాంకేతిక నిపుణుల కమిటీని నియమించామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు 2026 కల్లా వెలిగొండ పూర్తి చేసి, ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో రేయింబవళ్లు పని చేస్తున్నామన్నారు...ఇచ్చిన హామీకట్టుబడి ఇటీవలే హంద్రీనీవా కాలువల ద్వారా రాయలసీమ కృష్ణా జలాలను తరలించి చూపించామన్నారు. అలాగే వెలిగొండకు కూడా 2026 నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నీరందించటం ఖాయమన్నారు. ఆలోగానే నిర్వాసితుల కాలనీల పూర్తి చేయటం, పరిహారం పంపిణీ తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

తెలుగు దేశం ప్రభుత్వం గత హయాంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఏడు కాలనీల లో నాలుగు కాలనీలు నిర్మించినట్టు చెప్పారు. ఆ పనులకు తాలూకు బిల్లులు ప్రభుత్వం వచ్చిన తర్వాతే చెల్లించామన్నారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధమైన కృషి జరుగుతుందని మంత్రి రామా నాయుడు స్పష్టం చేశారు. జగన్ హయాంలో చిల్లిగవ్వ కూడా ఇవ్వని కారణంగా వెలిగొండ నిర్వాసితులకు ఇంకా 900 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. 2026 సంవత్సరం చివరికి ప్రాజెక్టు పూర్తి తో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని రామానాయుడు చెప్పారు.

ప్రకాశం బ్యారేజీ భద్రతకు భరోసా

• 67వ గేటు మరమ్మతులకు రూ. 9.94 లక్షలు • గతంలో వరదల సమయంలో బోటు ఢీకొనడంతో దెబ్బతిన్న గేటు • గేట్ల మరమ్మతులతో పాటు ఇతర అభివృద్ధి పనులు • నిపుణుల కమిటీ సూచనలతో భవిష్యత్ ప్రణాళికలు

ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రభ బ్యూరో: ప్రకాశం బ్యారేజీ భద్రతపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. లక్షలాది ఎకరాల ఆయకట్టుకు జీవనాడిగా ఉన్న బ్యారేజ్ నిర్వహణపై దృష్టి సారించింది. నిత్యం జలసిరులతో అన్నదాతల ఇంట సిరులు కురిపిస్తున్న కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. కృష్ణానదికి గత కొంత కాలంగా ఎగువన ఉప నదులు పొంగి ప్రవహిస్తుండడంతో లక్షలాది క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలవనరుల శాఖ అధికారులు ఈ నీటిని ప్రకాశం బ్యారేజీ గేట్లను ఎత్తి సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. అయితే లక్షలాది క్యూసెక్కుల విడుదలతో ప్రకాశం బ్యారేజీ భద్రతపై కూడా ప్రజల్లో సందేహాలు నెలకొంటున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నిపుణుల కమిటీతో బ్యారేజీ భద్రతపై అధ్యయనం చేయించింది. కమిటీ సూచనల మేరకు పటిష్టతకు చర్యలు చేపడుతోంది. అయితే బ్యారేజీకి ఎటువంటి ముప్పు లేదని నిపుణులు తెలియజేయడంతో కూటమి ప్రభుత్వం ఊపిరి తీసుకుంది.

67వ గేటు ధ్వంసం

2024 సెప్టెంబర్‌లో కృష్ణానదికి కనీవినీ ఎరుగని రీతిలో వరదనీరు చేరింది. ఈ నేపథ్యంలో వరదనీటి ప్రవాహ ఉధృతికి ఇబ్రహీంపట్నంలో నిలిచి ఉన్న మూడు బోట్లు కొట్టుకువచ్చాయి. ఇందులో ఒకబోటు ప్రకాశం బ్యారేజీ 67వ గేటును బలంగా ఢీకొనడంతో గేటు ధ్వంసమైంది. మరో రెండు బోట్లు గేట్ల వైపునుంచి కిందభాగానికి చేరిపోగా ఒక బోటు మాత్రం గేటు వద్ద ఉండిపోయింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం నిపుణుల సహాయంతో మూడు రోజుల పాటు శ్రమించి ఆ బోటును వెనక్కి మళ్లించారు. అయితే అధిక బరువు ఉన్న బోటు ఒక్కసారిగా బ్యారేజీ గేటును గట్టిగా ఢీకొనడంతో 67వ గేటు ధ్వంసమైంది. అప్పటి నుంచి అధికారులు ఈ గేటు నుంచి నీరు విడుదల చేయకుండా ఇతర గేట్ల ద్వారా నీటిని దిగువకు పంపుతున్నారు. మొత్తం 70 గేట్లు ఉన్న ప్రకాశం బ్యారేజీకి వరదల సందర్భంగా వాటిని ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు.

రూ. 9.94 లక్షల కేటాయింపు...

మరమ్మతులకు గురైన ఈ గేటు మార్పిడి కోసం కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బ్యారేజీ భద్రతను దృష్టిలో పెట్టుకొని 67వ గేటు మరమ్మతుల కోసం రూ. 9.94 లక్షలు విడుదల చేస్తూ రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ గేట్ యంత్ర భాగాలు, రోలర్లు అసలు పనిచేయడం లేదని అధికారుల పరిశీలన తేలింది. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదికలను పంపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిధులను మంజూరు చేసింది. భారీగా ప్రవాహాలు వచ్చిన సందర్భాల్లో బ్యారేజీ 70గేట్లను పైకెత్తి లక్షల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేశారు. అటువంటి బ్యారేజీ భవిష్యత్‌లో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా గేట్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో గేటు మరమ్మతులకు నిధులు మంజూరు చేసింది. అదేవిధంగా క్రస్ట్ గేట్లు, హాయిస్టింగ్ యంత్రాంగం, మార్గ యంత్రాలు మరమ్మతులు, నిర్వహణ చర్యలు కూడా చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 14.54 లక్షల మేరకు అనుమతి కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. వరదల సంఘటనలు కొనసాగుతున్న ప్రాంతాల్లో, బ్యారేజ్ పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాలు ప్రమాద ప్రభావానికి గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టింది.

దుర్గగుడిలో రాజకీయాలు వద్దు

• ఇంద్రకీలాద్రిపై ఆంక్షలు • ఆదాయం పెంచే మార్గాలు అన్వేషిస్తున్న • కొండపై ఎటువంటి దుకాణాలు ఉండవు • దుర్గగుడి పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ

ఎన్టీఆర్, ఆంధ్రప్రభ బ్యూరో: పూర్తి ఆధ్యాత్మిక చింతన ఉండే కనకదుర్గమ్మ వారి ఆలయంలో రాజకీయ వ్యాఖ్యలు చేయవద్దంటూ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నలుమూలలతో పాటు దేశ విదేశాల నుండి తరలివస్తున్న భక్తుల మనోభావాలకు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇంద్రకీలాద్రిపై రాజకీయ మాటలపై పూర్తిగా ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించారు. దుర్గగుడి పాలకమండలి సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులతో కలిసి బొర్రా గాంధీ మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. తొలి పాలకమండలి సమావేశం లో భక్తులకు పెద్దపీట వేసేలా నిర్ణయాలు తీసుకున్నామని, మొత్తం 24 అంశాలకు గాను 18 అంశాలను ఆమోదించినట్లు తెలిపారు. డిసెంబర్ 11 నుంచి 15 వరకు భవానీ దీక్షా విరమణలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్న ఆయన భవానీలకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు ఉండవన్నారు. కొండపైన ఎటువంటి దుకాణాలు ఉండకూడదని నిర్ణయించాం మని, దుకాణ దారులు అత్యధిక రేట్లకు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు లు వస్తున్న సందర్భంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. దేవస్థానమే రెండు దుకాణాలు పెట్టి అసలు ధరకు విక్రయించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. కొండపైన రాజకీయాలు మాట్లాడకూడదని ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛదనం ఆధ్యాత్మికం

• ఆరోగ్య పరిరక్షణతో కూడిన సేవలే లక్ష్యం
• స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్
• అధికారికంగా బాబా శత జయంతి ఉత్సవాలు

శ్రీ సత్య సాయి, ఆంధ్రప్రభ బ్యూరో: ప్రపంచ స్థాయిలో ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందిన పుట్టపర్తి ప్రశాంతి నిలయం లో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు స్వచ్ఛదనం, ఆధ్యాత్మికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె . పట్టాభిరామ్ పేర్కొన్నారు. ముఖ్యం గా విదేశీ భక్తులకు తగ్గట్టుగా ప్రపంచ స్థాయిలో సదుపాయాలు కల్పించడం స్వచ్ఛతను పాటించడం కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ఉందని ఆయన అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ భవనం లో ఆయన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు ఈనెల 13 నుంచి 23 వరకు అధికారిక శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఈనెల 19వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ, అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ మహమ్మద్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, పలువురు కేంద్ర మంత్రులు హాజరు కావడం జరుగుతోందన్నారు. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరపున పుట్టపర్తి పట్టణంలో స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంచేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. రోజుకు 70 నుంచి 75 వేల మంది బాబా భక్తులు హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చెప్పడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి, బాబా శత జయంతి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందుకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగులేటి నారాయణ ఆధ్వర్యంలో ఒక ప్రణాళిక బద్ధంగా బాబా ఉత్సవాలను నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

వైసీపీ పాలనంతా దోపిడీ.. విధ్వంసమే

మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజం

అమరావతి,ఆంధ్రప్రభ: జగన్ ప్రభుత్వ హయాంలో క్రెడిట్ దోపి తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ రాష్ట్ర సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. ఆయన పాలనంతా దోపిడీ, విధ్వంసమే ధ్యేయంగా సాగిందని దుయ్యబట్టారు.మొంథా తుపాను సమయంలో దాని వేగం కంటే చంద్రబాబు ప్రభుత్వం వేగంగా స్పందించి, క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిందన్నారు. అయితే ఇవేవీ జగన్,వైసీపీ నేతలకు కనిపించలేదని,అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి లోకి రావడమే ఆలస్యం విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు.గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడానికి జగన్ చేసిన మోసాలు, విధ్వంసమే కారణమన్నారు.ప్రభుత్వం హయాంలో అమ్మఒడి ద్వారా ప్రతి పిల్లవాడిని చదివిస్తానని చెప్పి ఇంటికి ఒకరికే ఇచ్చి మోసం చేశారన్నారు. కానీ, టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నట్లు మంత్రి సారథి స్పష్టం చేశారు. 67 లక్షల మంది విద్యార్థులకు ఇంటర్ వరకు రూ. 10,090 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.జగన్ ప్రభుత్వంలో చిక్కి, కోడిగుడ్ల పంపిణీలో రూ. 200 కోట్ల అవినీతి జరిగిందని,దీనికి వారు సిగ్గు పడాలన్నారు. రైతు భరోసా రూ. 14 వేలు ఇస్తామని చెప్పిన జగన్ కేవలం రూ. 7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు రెండు విడతలుగా రైతులకు ఇస్తున్నామని తెలిపారు.ఇక రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే విషయంలోనూ కూటమి సర్కార్ అద్భుతంగా పని చేస్తోందని మంత్రి సారథి కితాబిచ్చారు. ఇప్పటికే రూ. 7.68 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని తెలిపారు. 2027-28 నాటికి 7.20 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

భవిష్యత్ పర్యాటకానిదే

• ఏపీలో పెట్టుబడులు పెట్టండి
• అన్ని అనుమతులు సులభతరం
• పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తున్నాం
• లండన్ పర్యటనలో ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ ఆహ్వానం



అమరావతి, ఆంధ్రప్రభ: రానున్న భవిష్యత్ అంతా పర్యాట కానిదే అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. లండన్‌లో వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శన ముగిసిన అనంతరం ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్య క్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. డబ్ల్యూటీఎం ప్రదర్శ నలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది రాష్ట్ర పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు మంచి వేదికగా ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఎం సదస్సుకు వచ్చిన అంతర్జాతీయ పర్యాటక ప్రతినిధులను మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి ఆహ్వానించారు.

ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, నూతన పర్యాటక పాలసీని విడుదల చేశామని తెలుపుతూ 'ఏపీకి రండి. స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించండి. పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఏపీ పర్యాటక అభివృద్ధికి దోహద పడండి' అని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లను కోరారు. రాష్ట్రాభివృద్ధిలో పర్యాటక రంగం గేమ్ చేంజర్ అని, ఈ క్రమంలో ఏపీ పర్యాటకాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం మెండుగా ఉందన్నారు.

కమ్యూనిజం, సోషలిజం, క్యాపిటలిజం కంటే టూరిజానికే భవిష్యత్తు ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.15 నెలల కాలంలో తాము రూ.12 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. ఎకో, అడ్వెంచర్, బీచ్ టూరిజంలలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని, అంతేగాక వెల్‌నెస్ సెంటర్స్, ఆయుర్వేద కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రదేశం అని తెలిపారు. ఎకో టూరిజం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, టూరిజంలో ఏపీ దేశానికి మోడల్‌గా మారడంతో పాటు నంబర్ వన్ గా నిలవా లన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. విభిన్న జాతులు, మతాలు, సంస్కృతుల సమ్మేళనం భారతదేశం అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఐకమత్యమే తమ బలమని చెబుతూ భారత్ మాతాకీ జై అని నినదించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తాము అడుగులు వేస్తున్నామని తెలిపారు. మూడు రోజుల లండన్ పర్యటన ముగియడంతో ఏపీకి మంత్రి కందుల దుర్గేష్ బయలుదేరారు.